సీపీఐ నాయకులను ముందస్తు అరెస్టు

విశాలాంధ్ర-తుళ్ళూరు : సీపీఐ, కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక హోదా కోసం తలపెట్టిన ఆందోళనను నియంత్రించటంలో భాగంగా తుళ్ళూరు పోలీస్ స్టేషన్ సీపీఐ తాడికొండ నియోజకవర్గ కార్యవర్గసభ్యులు కంభంపాటి దేవునిదయ, షేక్ నాగుల్ మీరావలి, రాయిపూడి శాఖ కార్యదర్శి కంభంపాటి స్వామిలను అదుపులోకి తీసుకున్నారు. పోలీస్ చర్యలను కార్మిక సంఘం, సీపీఐ నియోజకవర్గ కార్యవర్గసభ్యులు జీవీ రాజు తీవ్రంగా ఖండించారు.

పవన్ కళ్యాణ్ కాపులకు ఏమైనా చేశారా..

విశాలాంధ్ర-తాడేపల్లి : జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కాపులకు ఏమైనా చేసారా అని కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపాశేషు ప్రశ్నించారు. శుక్రవారం తాడేపల్లి బైపాస్‌లోని తన కార్యాలయంలో విలేకరుల సమావే శంలో మాట్లాడారు. కాపులందరూ పవన్ కళ్యాణ్ చేతిలో ఉన్నట్టే పవన్ భావిస్తున్నారని పవన్ కళ్యాణ్ కాపు కులానికి గాని ఆయన నమ్ముకున్న జనసేన సైనికులకు గాని ఎప్పుడైనా ఏమైనా చేశారా అని ప్రశ్నించారు. కాపులను ఆదుకుంది జగన్ మాత్రమేనని అన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి

విశాలాంధ్ర-తెనాలి : అనారోగ్యంతో బాధపడుతూ వైద్య ఖర్చులు భరించలేని పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద తెనాలి శాసన సభ్యులు అన్నా బత్తుని శివకుమార్ సిఫారసు లేఖతో తెనాలి నియోజక వర్గం పరిధిలోని వివిధ వార్డు/గ్రామాలలోని ముగ్గురికి సుమారు 10లక్షల 30 వేల రూ. చెక్కులను మంజూరు చేశారు. శుక్రవారం లబ్ధిదారులకు చెక్కులను అందించారు. ఎమ్మేల్యే శివ కుమార్ మాట్లాడుతూ వైఎస్సార్ ప్రభుత్వం పేదలకు ఎంతో అండ దండలుగా ఉంటుందని, అనేక పథకాల ద్వారా ప్రజలందరికి సహాయ సహకారాలు అందించి వారి అభ్యున్నతికి పాటుపడుతుందన్నారు. ప్రజలు ఈ పథకాల ద్వారా ఎంతో సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో మన జగనన్నను గెలిపించాలని కోరారు.

గుంటూరులో నేడు 'రాష్ట్ర స్థాయి కళాజాత'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ ఆధ్వర్యంలో ఈ నెల 2వ తేదీ సాయంత్రం 5 గంటలకు గుంటూరులోని తాలూకా ఆఫీసు కాంపౌండ్‌లోని పెన్షనర్స్ అసోసియేషన్ హాలులో 'ఓటు వేద్దాం -ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేద్దాం' అనే అంశంపై రాష్ట్రస్థాయి కళా జాత జరగనుందని సిటిజెన్స్ ఫర్ డెమోక్రసీ జాయింట్ సెక్రెటరీ వల్లం రెడ్డి లక్ష్మణరెడ్డి శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ రాష్ట్ర ఎన్నికల అధికారి, సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ హాజరు కారున్నట్లు తెలిపారు. 12 మందితో కూడిన రాష్ట్రస్థాయి కళాకారుల బృందం ఓటర్లను చైతన్యపరిచే సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తారని ఆయన తెలిపారు. గేయాలు, నృత్య నాటికలు, జానపదాలతో ఓటు హక్కు ప్రాధాన్యతను వివరిస్తారని లక్ష్మణరెడ్డి తెలియజేశారు.

ఎఫ్ట్రానిక్స్‌లో కళ్ళం ఇంజనీరింగ్ విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: గుంటూరు శివారులో నెలకొన్న కళ్ళం హరనాథరెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో బి.టెక్ చివరి సంవత్సరము చదువుతున్న కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విద్యార్థి నాగార్జున ఈదరప్రముఖ ఎలక్ట్రానిక్స్ కంపెనీ ఎఫ్ట్రానిక్స్ సిస్టమ్స్ సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్ ఉద్యోగానికి సంవత్సరానికి రూ. 5.30 లక్షల జీతానికి ఎంపికైనట్లు కళాశాల డైరెక్టర్ డా. యం. ఉమాశంకర రెడ్డి శుక్రవారం తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.బి.యస్.బి.రెడ్డి, ఉపాధికల్పనాధికారి డా.పి.యల్.మాధవరావు ఎంపికైన విద్యార్థికి అభినందనలు తెలిపారు.

పల్స్ పోలియోపై అవగాహన

విశాలాంధ్ర-తెనాలి : ఈనెల 3వ తేదీ ఆదివారం పల్స్‌పోలియో కార్యక్రమం జరుగుతుందని, అందరూ తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని తెనాలి శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ మున్సిపల్ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో శుక్రవారం తెలిపారు. పల్స్‌పోలియోపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కరపత్రాలను ఆవిష్కరించారు. మున్సిపల్ సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నారా లోకేష్ సహకారంతో పెళ్ళి కానుక అందజేత

విశాలాంధ్ర-తాడేపల్లి :టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహకారంతో వడ్డేశ్వరం గ్రామానికి చెందిన షేక్ నాగూర్ వలి, పర్వీన్‌ల కుమార్తె షేక్ మహబూబ్ బి షేక్ మహబూబ్ సుభానిల వివాహం సందర్భంగా వారికి పెళ్లి కానుకను టీడీపీ నాయకులు శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ టీడీపీ పార్టీ అధ్యక్షులు ఈపూరి కోటయ్యబాబు, సీనియర్ నేత కాట్రగడ్డ మధుసూదనరావు, షేక్ ఇమామ్‌సా, పెళ్లి కుమార్తె తల్లిదండ్రులు, బంధువులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

4న బహిరంగ సభ

విశాలాంధ్ర-తెనాలి : తెనాలి పట్టణ పరిధిలో జగనన్న కాలనీ లేఔట్‌లలో ఇళ్ళ పట్టాలు అందుకున్న లబ్దిదారులకు ఇళ్ళ పట్టాలు రిజిస్ట్రేషన్ కార్యక్రమం ఈనెల 4వ తేదీన తాలూకా జూనియర్ కాలేజ్ ప్రాంగణంలో జరగనున్న బహిరంగ సభలో 1 నుండి 20వ వార్డుల పరిధి లోని లబ్దిదారులకు తెనాలి నియోజకవర్గ శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ రిజిస్ట్రేషన్ ఇళ్లపట్టాలు అందజేయనున్నారు. బహిరంగ సభ ఏర్పాటు పనులను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు.

ప్రత్యేక హోదా, విభజన హామీలు ఎన్నికల్లో ఎజెండాగా ఉండాలి

విశాలాంధ్ర-మంగళగిరి : ప్రత్యేక హోదా, విభజన చట్టం అమలుపై వైసీపీ, టీడీపీ, జనసేన పార్టీలు వారి విధానం ఏమిటో ప్రజలకు తెలియజేయాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య అన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు చేయాలని శుక్రవారం ప్రత్యేక హోదా విభజన హామీల సాధన విద్యార్థి యువజన సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో సీఎం నివాస ముట్టడికార్యక్రమానికి పిలుపునిచ్చారు. అందులో సీఎం నివాసానికి వెళుతున్న నాయకులు చలసాని శ్రీనివాసరావును, జై భారత్ పార్టీ అధ్యక్షులు జేడీ లక్ష్మీ నారాయణ మరో 12 మందిని అరెస్ట్ చేసి మంగళ గిరి పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మంగళగిరి పట్టణ పోలీస్ స్టేషన్‌లో అరెస్టు అయిన జేడీ లక్ష్మీనారా యణ, చలసాని శ్రీనివాసరావు మరో 12 మందిని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు పరామర్శించారు. వైసీపీ, టీడీపీ, జనసేన పార్టీలు రాష్ట్ర ప్రయోజనాల కన్నా వారి ప్రయోజనాలే ముఖ్యమని చెప్పి బీజేపీకి వంతపాడుతున్నాయన్నారు. వైసీపీ ఎంపీలు ఉన్నప్పటికీ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వాన్ని ప్రత్యేక హోదా, విభజన హామీల గురించి మాట్లాడే పరిస్థితిలో జగన్‌మోహన్ రెడ్డి లేదని విమర్శించారు. ఢిల్లీకి అఖిలపక్ష బృందాన్ని తీసుకెళ్లి మాట్లాడాలని చెప్పి వెళుతున్న నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడం దారుణమని అన్నారు. ప్రజలను మోసం చేస్తున్న వైసీపీ, టీడీపీ, జనసేన పార్టీలు ఇప్పటికైనా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంతో రాజీ పడకుండా రాష్ట్ర ప్రయోజనాల కోసం అభివృద్ధి కోసం పనిచేయాలని కోరారు. రానున్న ఎన్నికల్లో ఎజెండాగా ఈ అంశాలను పొందుపరచాలని కోరారు. ఇప్పటికీ కలిసి రాకపోతే ఉద్యమాన్ని చేస్తామని హెచ్చరించారు. కడప స్టీల్ ఫ్యాక్టరీ గురించి మాట్లాడాలని డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని బీజేపీ ప్రభుత్వం ప్రైవేటుపరం చేస్తునప్పటికీ అధికార, ప్రతిపక్ష పార్టీలు నామమాత్రంగానే పోరాటం చేస్తున్నాయని విమర్శించారు. రైల్వే జోన్ గురించి కూడా మాట్లాడటం లేదని అన్నారు. జై భారత్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జేడీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రామరాజ్యం అంటే ఇచ్చిన మాట తప్ప టమా అని ప్రశ్నించారు. తిరుపతి వెంకన్న సాక్షిగా ప్రధాని నరేంద్ర మోదీ ఆంధ్రప్రదేశ్‌కు 10 సంవత్సరాలు ప్రత్యేక హోదా కల్పిస్తామని చెప్పి మాట తప్పారన్నారు. చలసాని శ్రీనివాస్ మాట్లాడుతూ ఢిల్లీలో రైతులు జరుపు తున్న పోరాటం లాగా ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హోదా, విభజన హామీల సాధనకై ఢిల్లీలో పోరాటం చేయాలని విజ్ఞప్తి చేశారు. అరెస్ట్ అయిన వారిలో రాష్ట్ర నాయకులు షేక్ జిలాని, బి.వెంకటరెడ్డి తదితరులు ఉన్నారు.

ఇంటర్ పరీక్షలు ప్రారంభం

- మొదటి రోజు ప్రశాంతం
- 32,498 మందికి 31,718 మంది హాజరు
- 780 మంది గైర్హాజరు

విశాలాంధ్ర బ్యూరో-గుంటూరు : జిల్లాలోని 92 పరీక్ష కేంద్రాలలో మొదటి రోజు శుక్రవారం పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. ద్వితీయ లాంగ్వేజ్ తెలుగు, ఉర్దూ, హిందీ, సంస్కృతం పరీక్షలకు 32,498 మంది హాజరుకావాల్సి ఉండగా 31,718 మంది హాజరయ్యారు. 780 మంది గైర్హాజరయ్యారు. గుంటూరు ఏసీ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షల తీరుతెన్నులను జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. పరీక్షల్లో ఎలాంటి మాల్‌ప్రాక్టీస్ జరగకుండా నిశితంగా పరిశీలించేందుకు ప్రిన్సిపల్ ఛాంబర్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా పరీక్ష హాల్స్‌ను వీక్షించారు. అనంతరం జిల్లాలో 92 కేంద్రాల్లో జరుగుతున్న పరీక్షలను రీజనల్ ఇంటర్మీడియట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన లైవ్ వీవ్‌లో కలెక్టర్ పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పరీక్షలు అయ్యే వరకు చక్కగా ఏర్పాటు చేయాలని ఇంటర్మీడియట్ బోర్డు రీజనల్ ఇన్స్‌పెక్షన్ ఆఫీసర్ జీకే జుబేర్‌కు కలెక్టర్ సూచించారు. పరీక్షల అనంతరం ఆన్సర్ షీట్లను జాగ్రత్తగా భద్రపరచి ప్రభుత్వం సూచించిన జిల్లాలకు వాటిని చేరవేసేందుకు పరిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షలు సజావుగా ఎలాంటి పొరపాట్లకు తావు ఇవ్వకుండా నిర్వహించాలని ఆదేశించారు. పరిశీలన కార్యక్రమంలో గుంటూరు పశ్చిమ మండల తహశీల్దార్ నగేష్, ఇంటర్మీడియట్ అధికారులు పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రాల పరిధిలో గ్రామ సభలు

విశాలాంధ్ర-పొన్నూరు : 2023-24 రబీ సీజన్‌కు గాను పొన్నూరు సబ్ డివిజన్ పరిధిలోని పొన్నూరు, చేబ్రోలు, కాకుమాను మండలాల్లో 44,972 ఎకరాలలో సాగుకాబడిన అన్నీ రకాల పంటలను ఈ-క్రాప్‌లో నమోదు ప్రక్రియ ఫిబ్రవరి 29కి పూర్తి చేయడం జరిగిందని పొన్నూరు సహాయ వ్యవసాయ సంచాలకులు (రెగ్యులర్) వి.రామకోటేశ్వరి తెలిపారు. మూడు మండలాల్లో అన్నీ రైతు భరోసా కేంద్రాల వద్ద మార్చి 1వ తేదీ నుంచి 3వ తేదీ వరకు ఈ-క్రాప్ ముసాయిదా జాబితాను సామాజిక తనిఖీ కోసం ప్రదర్శించబడుతుందని, రైతు భరోసా కేంద్రాల పరిధిలో గ్రామ సభలు కూడా నిర్వహించబడతాయని పేర్కొన్నారు. ఈ గ్రామ సభలలో రైతు భరోసా కేంద్రాల సిబ్బంది ముసాయిదా జాబితాలో ఉన్న ఈ-క్రాప్‌లో నమోదు కాబడిన అన్నీ వివరాలను సమగ్రంగా చదివి వినిపించడం జరుగుతుందన్నారు. రైతు సోదరులు మీ రైతు భరోసా కేంద్రంలో సామాజిక తనిఖీ కోసం ప్రదర్శించబడుచున్న రబీ 2023-24 పంట నమోదు ముసాయిదా జాబితాను పరిశీలించి, అభ్యంతరాలు ఏమైనా ఉన్నట్లయితే సవరణ కోసం మీ రైతు భరోసా కేంద్రంలో ఉన్న రైతు భరోసా కేంద్రం సిబ్బందిని సంప్రదించి.. అభ్యంతరాలను రాత పూర్వకంగా తెలియజేయాలని ఆమె కోరారు.

ఎదగుదలకు పేదరికం అడ్డు కాదు : పెమ్మసాని

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: 'విద్యార్థులందరికీ ఆర్థిక స్థితి, ఆలోచనా శక్తి ఒకేలా ఉండాలని లేదు. అలా అని పేదరికం మన ఎదుగుదలకు అడ్డు కాకూడదు.' అని టిడిపి నాయకులు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గుంటూరు నగర శివారులోని పుల్లటి గుంట సమీపానగల మలినేని ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజ్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన నేషనల్ లెవెల్ ఫెస్ట్‌లో డా.పెమ్మసాని పాల్గొన్నారు. తాను అమెరికా వెళ్లే సమయానికి తన కుటుంబం ఎన్నో అప్పుల్లో ఉండేదని, కానీ తన కష్టమే తనని ఈ స్థాయికి తీసుకొచ్చిందని చెప్పారు. ప్రతి విద్యార్థికి వ్యక్తిగత ప్రేరణ, క్రమశిక్షణ ఉన్నప్పుడే ఆ విద్యార్థి ఉన్నత శిఖరాలకు చేరగలరని తెలిపారు. ఇలాంటివన్నీ చెప్పడానికి తేలికైనా గాని, తప్పకుండా అనుసరించినప్పుడే విజయాలు సానుకూలమవుతాయి అన్నారు. నేడు చాలా మంది యువత సోషల్ మీడియాతో బిజీగా గడుపుతున్నారని, ఆ మాధ్యమాన్ని సరైన మార్గంలో ఉపయోగించుకావాలని, విద్యార్థి తనకు కావలసిన సమాచారాన్ని సేకరించి ఉపయోగించుకున్న ట్లయితే భవిష్యత్తుకు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. 'విద్యార్థి జీవితంలో మరో మరచిపోకూడని అంశం ఏంటంటే, మీ భవితవ్యానికి పూలబాట వేసినా, ముళ్లబాట పరిచినా మీరు ఎన్నుకునే నాయకులదే బాధ్యత' అని అన్నారు. టీవీలో వచ్చే ప్రకటనలు చూసో, ఎవరో చెప్పారనో కాకుండా స్వయంగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని తెలిపారు. కార్యక్రమ ంలో కాలేజ్ చైర్మన్ డాక్టర్ మలినేని పెరుమాళ్ల, డైరెక్టర్ డాక్టర్ డి. శ్రీనివాస్ కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

గుంటూరులో యూనికో హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రారంభం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : చిరు వ్యాపారులు, మధ్య తరగతి కుటుంబాలకు సొంతింటి నిర్మాణం, కొనుగోలు కోసం తక్కువ వడ్డీ రేట్లలో యూనికో హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ రుణాలు అందిస్తోందని యూనికో సంస్థ స్టేట్ హెడ్ కొండవీటి ప్రదీప్ పేర్కొ న్నారు. అరండల్‌పేట 12వ లైను 1వ అడ్డరోడ్డులో యూనికో హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ గుంటూరు శాఖను శుక్రవారం ఆ సంస్థ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ కె.అరుణ్, చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ ఎం.మణి కందన్ ప్రారంభించారు. బ్రాంచ్ మేనేజర్ పి.ఏడు కొండలు, సంస్థ క్రెడిట్ విభాగం ప్రతినిధులు, మార్కెటింగ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

మైనారిటీ మోర్చా నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా బిలాల్

విశాలాంధ్ర-తాడికొండ : తాటికొండ నియోజకవర్గ మైనారిటీ మోర్చా నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా షేక్ బిలాల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షులు షేక్ బాజీ నుంచి నియామక పత్రం అందుకున్నారు. నియోజకవర్గంలో బీజేపీ అభివృద్ధికి తమ వంతుగా పూర్తిగా సహకారం అందిస్తానని, తన నియామకానికి సహకరించిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

కొనసాగుతున్న భవన నిర్మాణ కార్మికుల ధర్నా

విశాలాంధ్ర-తెనాలి : భవన నిర్మాణ కార్మికులకు వైసీపీ చేస్తున్న అన్యాయాన్ని నిరసిస్తూ భవన నిర్మాణ కార్మిక సంఘం సీఐటీయూ ఆధ్వర్యంలో తెనాలి గాంధీ బొమ్మ సెంటర్లో ధర్నా నిర్వహించారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దండా లక్ష్మీనారాయన మాట్లాడుతూ 100% ఇచ్చిన వాగ్దానాలు అమలు చేశా మని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు ఏమి ఇచ్చారో చెప్పా లని డిమాండ్ చేశారు. 1214 మెమో విడుదల చేసి అమలవుతున్న సంక్షేమ పథకాలను కూడా ఆపివేయడం ఎంత వరకు న్యాయమో జగన్ చెప్పాలని ప్రశ్నించారు. రాష్ట్రంలో 300 కోట్లు పెండింగ్ క్లైములు పరిష్కారంలో ఉండగా, జిల్లాలో 10 కోట్ల పెండింగ్ క్లైములు పరిష్కారంలో ఉన్నాయన్నారు. పేదల పక్షపాతి జగన్ అని మాటల్లో కాకుండా చేతల్లో చూపించాలని, వెంటనే కార్మికుల సమస్యలను పరిష్కరించి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు, కరిముల్లా, సీఐటీయూ మండల కార్యదర్శి షేక్ హుస్సేన్‌వలి, మిక్కంటి పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-తెనాలి : తెనాలి పురపాలక సంఘ కౌన్సిల్ హాలులో ఆంధ్రా పారీస్ మున్సిపల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం శంకర కంటి ఆసుపత్రి, పెదకాకాని వారిచే ఉచిత కంటివైద్య శిబిరం కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగులకు నేత్ర పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే శివకుమార్ పాల్గొని మాట్లాడుతూ శంకర కంటి ఆసుపత్రి, పెదకాకాని వారు చేస్తున్న సేవలకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ బి.శేషన్న, మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధికారమేష్, అసిస్టెంట్ కమీషనర్ అనూష, ఆకురాతి రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక హోదా, విభజన హామీలు సాధనతో ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని కాపాడుదాం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రత్యేక హోదా, విభజన హామీలు సాధనతో ఆంధ్రుల ఆత్మ గౌరవాన్ని కాపాడుదామని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. యుద్ధ ప్రాతిపదికన పోలవరం జాతీయ ప్రాజెక్ట్ సాధన సాధిస్తామని తెలిపారు. కేజీ బేసిన్‌లో ఆంధ్రప్రదేశ్ వాటాను సాధించుటకు కృషి చేస్తామని, డివిజన్‌తో కూడి రైల్వే జోన్ సాధించుట తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఇంటింటికి పరిశుభ్రమైన తాగునీరు సరఫరా చేయుటకు..మెరుగైన సంస్కరణలతో పోలీస్, రెవెన్యూ సేవలను ప్రక్షాళన చేయటం. 100శాతం అక్రమ కేసులకు తావులేని విధంగా మాన హక్కులను కాపాడటం జరుగుతుందన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతికి తావులేని విధంగా పౌర సేవలు అమలు చేయటం, ఒకే రాష్ట్రం, ఒకే రాజధానితో అద్భుతమైన రాజధాని నిర్మాణాన్ని నిర్మించుటకు విశేష కృషి చేస్తామన్నారు. నిరుద్యోగం లేని సమాజాన్ని సృష్టించేందుకు విశేష కృషి, అలాగే రాష్ట్రంలోని అన్ని జిల్లాలలను నూతన ప్రమాణాలతో సంపద గల అభివృద్ధి సాధించేందుకు తమ పార్టీ పనిచేస్తోందన్నారు. కాలయాపనకు, అక్రమాలకు తావులేని న్యాయస్థాన తీర్పులను అమలు చేయుటకు రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ పని చేస్తోందని స్పష్టంచేశారు. ప్రతి గ్రామానికి కనీస వసతులు, మౌళిక సదుపాయాలు ప్రజల దరికి చేర్చేందుకు...పటిష్టమైన రోడ్లు, కాలువల నిర్మాణంతో అభివృద్ధిని సాధించేందుకు తమ పార్టీ పని చేస్తోం దని ఆయన పేర్కొన్నారు. 2024 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయదలచిన అభ్యర్థులను రాష్ట్రీ ప్రజా కాంగ్రెస్ పార్టీ ఆహ్వానిస్తుందని అన్నారు.

ఎన్నికలకు సిద్ధం కండి: డేగల

విశాలాంధ్ర-గుంటూరు : ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రతిఒక్కరూ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ సూచించారు. అర్బన్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం అర్బన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ప్రభాకర్ మాట్లాడుతూ రానున్న ఎన్నికలు అత్యంత కీలకమైన ఎన్నికలని, ప్రతిఒక్కరూ ఓట్ల అవకతవకలపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అధికారం కోసం వైసీపీ అనేక అడ్డదారులు తొక్కుందని, వాటన్నిటిని సమర్ధ వంతంగా ఎదుర్కోవాలని సూచించారు. బూత్ ఇన్‌చార్జ్‌లు ఓటర్ లిస్టుపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. నిరంతరం ప్రజల్లో మమేకమై జగన్ రెడ్డి అరాచకాలను ప్రజలకు వివరించాలన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ-జనసేన కూటమి అధికారంలోకి వస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ముత్తినేని రాజేష్, సొపాటి రత్నం, కామేపల్లి సురేష్, కొల్లి అనిల్, పొన్నెగంటి శ్రీనివాసరావు, క్రోసూరి సతీష్, యద్దల రమేష్, అన్నాలదాస్ నాగరాజు, నిశంకరరావు అమర్నాథ్, ఓర్సు శ్రీనివాసరావు, పెరవలి పవన్ కుమార్ పాల్గొన్నారు.

జగన్ పాలనకు అంతం పలకాలి : ధూళిపాళ్ల

విశాలాంధ్ర-పొన్నూరు: సీఎం జగన్మోహన్‌రెడ్డి పాలనకు అంతం పలికేందుకు ఉమ్మడి పార్టీలు సమన్వయంతో పనిచేసి అధికారం చేపట్టాలని టీడీపీ అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం పొన్నూరు జనసేన పార్టీ కార్యాలయంలో ఆత్మీయ సమావేశంలో మాట్లా డారు. ధూళిపాళ్ల గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అందుకు త్వరలో ఇరు పార్టీల కార్య చరణ ప్రకటిస్తామని జనసేన నేత వడ్రాణం మార్కండేబాబు పేర్కొన్నారు. టీడీపీ, జనసేన శ్రేణులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

ఎన్నికల నిర్వహణ సన్నద్ధత ఏర్పాట్లపై సమీక్ష

విశాలాంధ్ర-గుంటూరుకార్పొరేషన్ : జిల్లాలో సార్వత్రిక ఎన్నికల సన్నద్ధతకు సంబంధించి ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలు ప్రకారం అవసరమైన ప్రత్యేక బృందాలు, నోడల్ అధికారులను నియమించి శిక్షణ కార్యక్రమాలను సక్రమంగా పూర్తి చేయటం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి రాష్ట్ర చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్ ముఖేష్ కుమార్ మీనాకు తెలిపారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్రచీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్ ముఖేష్ కుమార్ మీనా ఎన్నికల నిర్వహణ సన్నద్ధత ఏర్పాట్లు, ఓటరు దరఖాస్తుల పరిష్కారం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ వీసీ సమావేశ మందిరం నుంచి కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, కమిషనర్ కీర్తీ చేకూరి, తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖర్ జైన్, డీఆర్వో పెద్ది రోజాతో కలిసి పాల్గొన్నారు.

ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు కమిటీల పాత్ర కీలకం : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఎన్నికలు సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ కమిటీ (ఎంసీసీ), డిస్ట్రిక్ట్ ఎక్స్పెం డీచర్ మానిటరింగ్ కమిటీలు కీలకపాత్ర పోషించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం కలక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో ఎన్నికల విధులకు సంబంధించి మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ కమిటీ, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ, మీడియా బ్రీఫింగ్, డిస్ట్రిక్ట్ ఎక్స్పెండీచర్ మానిటరింగ్ కమిటీ, సి-విజిల్, 1950 కాల్ సెంటర్, కంప్లైంట్ సెల్, కంట్రోల్ రూమ్ కమిటీలలో విధులు కేటాయించిన నోడల్ అధికా రులు, సూపర్ వైజర్లు, సపోర్టింగ్ స్టాఫ్‌కు నిర్వహించిన శిక్షణ తరగతులలో కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ రాజకుమారి, కమీషనర్ కీర్తి చేకూరి, డీఆర్ఓ పెద్ది రోజా, డిప్యూటీ కలెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ 1950 నుండి ఎలక్షన్ కమిషన్ ఏర్పాటు అయిన ప్పటి నుండి ఎలక్షన్ ప్రక్రియ మొత్తం ఎలక్షన్ కమిషన్ ఆధీనంలోనే ఉంటుందని, ఎన్నికల్లో రిటర్నింగ్ ఆఫీసర్లకు ఎక్కువగా పని ఉంటుందని, ఏవరికి ఏ బాధ్యత అప్పగిస్తామో ఆ అధికారి ఆ బాధ్యతను ముందుగా అర్థం చేసుకోవాల న్నారు. ఎలక్షన్ కమిషన్ ఇచ్చిన ఆర్డర్‌ను ఎట్టి పరిస్థితుల్లోను ఉల్లంఘించకూడదని, ఎవరికి కేటాయించిన పనిని వారు నిర్వహించాలన్నారు. ఎలక్షన్ కమిషన్ ఎలక్షన్ నోటిఫికేషన్ విడుదల చేసిన వెంటనే మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ అమలులోకి వస్తుందని, అందుకే ముందుగానే ఈ శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతున్నదన్నారు. శిక్షణ కార్యక్రమంలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిట రింగ్ కమిటీ, డిస్ట్రిక్ట్ ఎక్స్పెండీచర్ మానిటరింగ్ కమిటీ లు తదితర కమిటీలు నిర్వహించాల్సిన విధులపై పీడీ డీఆర్డీఏ హరిహరనాథ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

సొంతింటి కలను నెరవేర్చిన ఘనత వైఎస్ జగన్‌కే దక్కింది

- ఇళ్ళ పట్టాల పంపిణీలో మంత్రి విడదల రజిని

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : సొంతింటి కలను నెరవేర్చిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని అన్నారు. గుంటూరులోని 29, 31, 44 డివిజన్లలో శుక్రవారం ఇళ్ళ పట్టాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. మంత్రి విడదల రజిని చేతులు మీదుగా పలువురు మహిళలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. మంత్రి మాట్లాడుతూ ఇంటి స్థలంతో పాటు ప్రభుత్వం నిర్మించి ఇస్తున్న స్థలంలో ఇంటి నిర్మాణానికి సంబంధించి పూర్తి హక్కులు నిరుపేదలకు దక్కేలా చేస్తున్న ఏకైక ప్రభుత్వం తమదేనని పేర్కొన్నారు. జగనన్న ప్రథమ ప్రాధాన్యత మహిళలేనన్నారు. రాష్ట్ర చరిత్రలోనే ఏకంగా 32 లక్షల మందికి ఇళ్ల పట్టాల పంపిణీ, ఇళ్ల నిర్మాణం చేపట్టిన తొలి ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం అని అన్నారు. అర్హులైతే కేవలం 90 రోజుల్లోనే ఇంటి స్థలం అందజేస్తున్నామని చెప్పారు. తొలి దశలో 15 లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా నిర్ణయించామని, ఇప్పటికే దాదాపు 7.50లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ప్రభుత్వ సంస్థల చైర్మన్లు, డైరెక్టర్లు, ఆయా క్లస్టర్ల ఇన్‌ఛార్జ్‌లు, సచివాలయ కన్వీనర్లు, తదితరులు పాల్గొన్నారు.

37,064 మంది లబ్దిదారులకు విద్యా దీవెన : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: జిల్లాలో 37,064 మంది లబ్దిదారులకు 33,145 మంది తల్లుల ఖాతాలకు విద్యాదీవెన పథకం క్రింద రూ. 31.28 కోట్ల రూపాయలు జమ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వేణుగోపాల రెడ్డి తెలిపారు. శుక్రవారం కృష్ణాజిల్లా పామర్రు నుండి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జగనన్న విద్యా దీవెన పూర్తి ఫీజు రీయింబర్స్మెంట్ అక్టోబర్ డిసెంబర్ 2023 త్రైమాసిక ఫీజు విద్యార్థులు, తల్లుల జాయింట్ ఖాతాలో జమ చేసే ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని గుంటూరు కలక్టరేట్ లోని వీసి సమావేశ మందిరం నుండి కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు, డీడీ సాంఘీక సంక్షేమ శాఖ మధు సూధనరావు,లతో కలసి వీక్షించారు. 37,064 మంది విద్యార్థులకు రూ.31,28,08,508ల చెక్కును అందజేశారు.

ప్రశాంతంగా ఇంటర్మీడియట్ పరీక్షలు



విశాలాంధ్ర-మంగళగిరి: మంగళగిరి పట్టణంలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు శుక్రవారం జరిగాయి. నిర్మల జూనియర్ కాలేజీ, విజే జూనియర్ కాలేజీ, సీకే జూనియర్ కాలేజీ, నారాయణ జూనియర్ కాలేజీ, శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో పరీక్షలు జరిగాయి. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు 144 సెక్షన్ అమలు జరిపారు. ఐదు సెంటర్లలో 1500 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు.

CHANGE OF NAME

I, **PINNINTI KRISHNA KUMARI** (Old Name), W/o. Pinninti Siva Sankara Rao, resident of Door No. 5-90, Venugopala Swami Temple, Annavaram Village, Pedanandipadu Mandal, Guntur District - 522616. I have changed my name as **GANESUNI KRISHNA KUMARI** (New Name) W/o. Pinninti Siva Sankara Rao. Hereafter my name is known as **GANESUNI KRISHNA KUMARI** (New Name) W/o. Pinninti Siva Sankara Rao.

CHANGE OF NAME

I, **KOTA RANGA** (Old Name), S/o. Kota Venkata Ramaiah, resident of Door No.21-14-740, 2nd Lane, Sanjay Gandhi Nagar, Opp: Mens Medical Hostel, Amaravathi Road, Guntur, Guntur District - 522002, Andhra Pradesh. I have changed my name as **KOTA RANGA RAO** (New Name) S/o. Kota Venkata Ramaiah. Hereafter my name is known as **KOTA RANGA RAO** (New Name) S/o. Kota Venkata Ramaiah.

CHANGE OF NAME

I, **KOTA ANJALI** (Old Name), W/o. Kota Ranga Rao, resident of Door No.21-14-740, 2nd Lane, Sanjay Gandhi Nagar, Opp: Mens Medical Hostel, Amaravathi Road, Guntur, Guntur District - 522002, Andhra Pradesh. I have changed my name as **KOTA NAGANJALI** (New Name) W/o. Kota Ranga Rao. Hereafter my name is known as **KOTA NAGANJALI** (New Name) W/o. Kota Ranga Rao.

ట్రాక్టర్-కారు ఢీ - ముగ్గురు మృతి

విశాలాంధ్ర-మంగళగిరి: ట్రాక్టర్, కారు ఢీకొన్న ఘటనలో ముగ్గురు మృతి చెందగా... మరో ముగ్గురు గాయాలపాలయైన సంఘటన గురువారం అర్ధరాత్రి ఏటుకూరు బైపాస్ రోడ్డులోని బొంతపాడు సమీపంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం మంగళగిరి గంగాళమ్మపేటకు చెందిన కుటుంబ సభ్యులు సత్తెనపల్లిలోని వివాహ వేడుకకు హాజరై తిరిగి కారులో వస్తుండగా బొంతపాడు సమీపానికి రాగానే ముందు వెళ్తున్న ట్రాక్టర్ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు మహిళలు, ఓ ఆరేళ్ల బాలుడు అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ఘటనలో గాయాలపాలైన ముగ్గురిని గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మంగళగిరి 4వ వార్డుకు చెందిన గార్లపాటి సుబ్బమ్మ (50), గార్లపాటి శ్యామ్ (6), గార్లపాటి పావని (19) మృతి చెందారు. అందరూ ఒకే కుటుంబ సభ్యులే కావడంతో మంగళగిరి పట్టణంలోని నాలుగో వార్డ్ లోని వారి గృహం వద్ద కుటుంబ సభ్యులు తల్లడిల్లి పోతున్నారు. గార్లపాటి శ్యామ్ మృతి చెందిన సుబ్బమ్మ కొడుకు కుమారుడు. శ్యామ్ మృతి వార్త విన్న వెంటనే తల్లి రాధిక తలడిల్లిపోతుంది. కార్ డ్రైవర్ గా వచ్చిన శ్రీకాంత్ ఫ్రెండ్లీగా డ్రైవింగ్ చేయడానికి వచ్చారు. వచ్చి ప్రమాదానికి గురై గాయాలతో బయటపడ్డాడు. మృతి చెందిన పావని ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతుంది. రెండో తేదీ నుండి పరీక్షకు హాజరు కావలసి ఉంది. ఇంతలోనే రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందడంతో ఆ కుటుంబ సభ్యులు తలడల్లిపోతున్నారు.

లోకేష్ సంతాపం

మృతుల కుటుంబాలకు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ లోకేష్ సంతాపం తెలిపారు. తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఈ దుర్ఘటనలో గాయపడిన గార్లపాటి నాగలక్ష్మి (38), డ్రైవర్ శ్రీకాంత్ (31)లకు మెరుగైన వైద్యసాయం అందించాల్సిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

అపర కర్మల భవనమునకు స్థలం కేటాయించాలి

- మంత్రి రజినికి విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ సేవా సంఘం వినతి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: విశ్వకర్మ విశ్వ బ్రాహ్మణులకు గుంటూరు నగర పరిధిలో అపర కర్మలు నిర్వహించేందుకు స్థలం కేటాయించాలని, అదే విధంగా సంఘ పరంగా ఉన్న ఇబ్బందులను తొలగిం చాలని ఆంధ్ర రాష్ట్ర విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ సేవా సంఘం, శ్రీ విశ్వకర్మ పీఠం వారు శుక్రవారం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజినిని కలిసి వినతిపత్రం అందజేశారు. గుంటూరు నగరంలో సుమారు 18 వేల నుంచి 20 వేల కుటుంబాల వారు జీవనము సాగించుచు న్నాము. అపర కర్మల భవనమునకు స్థలము లేక చాలా ఇబ్బంది పడుచున్నామన్నారు. మంత్రి స్పందిస్తూ విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ సేవ సంఘమునకు కావలసిన స్థల విషయన్ని పరిశీలన చేసి, అతి తక్కువ సమయం లోనే అపర కర్మలకు ఉపయోగపడే స్థలాన్ని అందజేస్తా మని తెలియచేశారు. మంత్రిని కలిసిన వారిలో శ్రీ విశ్వకర్మ పీఠం పీఠాధిపతులు మయ బ్రహ్మాచారి, కొమ్మూరి రావణ బ్రహ్మ, నాగాచారి, సంఘ పెద్దలు ఉన్నారు.

తాగునీటి కోసం రాజధానిలో దళితుల రాస్తారోకో

విశాలాంధ్ర-తుళ్ళూరు : రాజధాని ప్రాంతం తుళ్లూరు మండలం దొండపాడు అంబేద్కర్ కాలనీవాసులు తాగునీటి కోసం శుక్రవారం రాత్రి రాస్తారోకోకు దిగారు. 15 రోజులుగా తాగునీరు సరఫరా కావడం లేదంటూ ప్రధాన రహదారిపై బైఠాయించారు. దీంతో విజయవాడ అమరావతి ఆర్టీసీ బస్సులు రాకపోకలు నిలిచిపోయాయి.

CHANGE OF NAME

I, **SADINENI RENUKA DEVI** (Old Name), W/o. SADINENI NAGESWARARAO, resident of Door No. 134-18-1554, Flat No. 502, Yaganti Park Wood, 12th Line, Sriram Nagar, Inner Ringroad, Near Gayathri Temple, Gorantla, Guntur, Guntur District - 522034, Andhra Pradesh. I have changed my name as **RENUKA DEVI BANDARUPALLI** (New Name) W/o. SADINENI NAGESWARARAO. Hereafter my name is known as **RENUKA DEVI BANDARUPALLI** (New Name) W/o. SADINENI NAGESWARARAO.

పాస్‌పోర్ట్ పోయినది

గుంటూరు సిటీ, ఎస్‌వివిఎన్ కాలనీ 4వ లైను, డోరు నెం.3-18-779రు కాపురస్తులు **వట్టికూటి సురేష్ బాబు గారి కుమారుడు వట్టికూటి అనీష్ (సెల్: 88853 35454)** అను నేను నా పేరిట గల పాస్‌పోర్ట్ నెం. **L8605954** ఒరిజినల్‌ను **దీ.22-02-2024**న గుంటూరు జిల్లా రిజిస్ట్రారు ఆఫీసు నుండి సమీపంలోని కలెక్టర్ ఆఫీసు వద్ద జిరాక్సు కోసం టూవీలర్‌పై వెళ్తుండగా పోగొట్టుకున్నాను. ఎవరికైనా నా పాస్‌పోర్ట్ దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

నరసరావుపేట ఎంపీని బీసీకి ఇచ్చి చరిత్ర లిఖించిన జగన్

విశాలాంధ్ర-అమరావతి : నరసరావుపేట పార్లమెంట్ స్థానంలో ఒక బీసీ వ్యక్తిని నిలబెట్టి సీఎం వైఎస్ జగన్ కొత్త చరిత్ర లిఖించారని నరసరావుపేట ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. అమరావతి మండలం మునగోడు గ్రామంలో నిర్వహించిన వైసీపీ కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు, నరసరావుపేట ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు. నరసరావుపేట ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ సీఎం జగన్ ఆశీస్సులతో పల్నాడు జిల్లాకు వచ్చానన్నారు. గతంలో నెల్లూరు నుంచి వచ్చిన నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి, మేకపాటి రాజమోహన్ రెడ్డిని ఇక్కడి ప్రజలు ఆదరించినట్టు నన్ను కూడా మీ సొంత బిడ్డలా ఆదరించాలని కార్యకర్తలను కోరారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి గ్రామం కూడా అభివృద్ధికి అసలైన నిదర్శనంగా ఉన్నాయన్నారు. అమరావతి మండలం అత్తలూరులో రూ.2.15 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ఎమ్మెల్యే శంకర్రావు ప్రారంభించారు. గ్రామంలో రూ.1.93 కోట్లతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రూ.22 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ అత్తలూరు గ్రామానికి ఐదేళ్లలో సంక్షేమం ద్వారా రూ.30 కోట్లు, అభివృద్ధి ద్వారా రూ.15 కోట్లు రావడం చాలా గొప్ప విషయమన్నారు. ఒక చిన్న గ్రామానికి రూ.45 కోట్లు వచ్చాయంటే.. అభివృద్ధి లేదంటున్న ప్రతిపక్షాలకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో ఇన్ని అభివృద్ధి పనులు జరిగాయా అని ప్రశ్నించారు. నియోజకవర్గంలో శరవేగంగా అభివృద్ధి జరుగుతోందని, ప్రజలు మంచిని చూసి.. పేదల కోసం పనిచేసేవారికి అండగా ఉండి ఆశీర్వదించాలని కోరారు.

ఒప్పిచర్ల గ్రామ సచివాలయ 2 వీఏఏ సస్పెండ్

విశాలాంధ్ర-కారంపూడి: మండలంలోని ఒప్పిచర్ల గ్రామ సచివాలయ-2 విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ శ్రీనివాసరావును సస్పెండ్ చేస్తున్నట్లు పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. గ్రామ సచివాలయం ద్వారా రైతులకు సబ్సిడీపై అందించిన విత్తనాల అమ్మకాల తాలుకు నగదు రూ. 3 లక్షల 20 వేలు ప్రభుత్వ ఖజానాకు జమ చేయకుండా నిర్లక్ష్యం వహించినం దుకు గాను శ్రీనివాసరావును సస్పెండ్ చేశారు. అదే విధంగా మండలంలోని కారంపూడి-2 నందు ఫర్టిలైజర్స్ తాలుకు రూ. 60 వేలు, చింతపల్లి సచివాలయం నందు విత్తనాల అమ్మకం తాలుకు రూ. 40 వేలు బకాయిలు ఉన్నట్లు ఏవో బత్తుల యలమందారెడ్డి తెలిపారు.

పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-దుగ్గిరాల: మండల పరిధిలోని గ్రామాల్లో ఉన్న ఆరోగ్య కేంద్రాల్లో జరగ బోయే పల్స్ పోలియో కార్యక్రమం 0-5 సంవత్సరాల లోపు పిల్లలు కలిగిన తల్లిదండ్రులు ఉపయోగించుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ ఇజాజ్ అబ్దుల్ రెహమాన్ కోరారు. డాక్టర్ మాట్లాడుతూ 0-5 సంవత్సరాల కలిగిన పిల్లలు 2294 మంది ఉన్నారని పోలియో చుక్కలు వేయడానికి 13 కేంద్రాలు ఏర్పాటు చేశారు అన్నారు. ఆదివారం కేంద్రాల్లో పోలియో చుక్కలు వేయించిన తర్వాత మిగిలిన పిల్లలకు సోమ, మంగళ వారాల్లో ఇంటింటికి తిరిగి వేస్తారని తెలియజేశారు. ఎంఈఓ కాజా శ్రీనివాసరావు, ఈవోపీఆర్డి పురం శ్రీనివాసరావు, డాక్టర్ ఇందిర, డాక్టర్ సుకన్య వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శివరాత్రి ఉత్సవ విజయానికి కృషి చేయాలి

విశాలాంధ్ర-రెంటచింతల: ప్రాచీనశైవ క్షేత్రం సత్రశాలలో మార్చి 8న నిర్వహించే శివరాత్రి ఉత్సవాన్ని విజయవంతం చేసేందుకు అందరూ సమిష్టి కృషి చేయాలని ఎమ్మెల్యే పిన్నెల్లి రామ కృష్ణారెడ్డి కోరారు. శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి దేవాలయం 2024 మాహాశివరాత్రి తిరుణాళ్ళ పోస్టర్‌ను ఆవిష్కరించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ శివరాత్రికి వచ్చే యాత్రికులకు, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేయాల న్నారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని గుర్తు చేసారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు బద్దూరి బ్రహ్మారెడ్డి, ఈఓ నెమలిరెడ్డి, ఎంపీపీ పాముల సంపూర్ణమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు గొట్టం బ్రహ్మారెడ్డి, మోర్తల ఉమామహేశ్వర రెడ్డి. పమ్మి సీతారామిరెడ్డి, గొట్టం భాస్కర్ రెడ్డి, గుండా కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీనరసింహస్వామి జన్మ నక్షత్ర వేడుకలు

విశాలాంధ్ర-వినుకొండ : వినుకొండ అతి పురాతనమైన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి జన్మ నక్షత్ర వేడుకలు శుక్రవారం అత్యంత వైభవ్వేతంగా నిర్వహిం చారు. స్వామి వారికి తెల్లవారు జామున పంచామృత పంచసూక్తములతో అభిషేకం ప్రత్యేకంగా జాజుల మాల్యాద్రి ఆధ్వర్యంలో నిర్వహించారు. నిత్య అన్నదానం పదవ వార్షికోత్సవంలో భాగంగా పట్టణంలోని శివయ్య స్తూపం సెంటర్‌లో భారీ అన్నదాన కార్యక్రమానికి శాసనసభ్యులు తనయుడు బొల్లా గిరి బాబు యువ నాయకులు అన్నదానమునకు కొబ్బరికాయ యను కొట్టి, వచ్చిన భక్తులకు అన్నసంతర్పణ చేశారు. వారు మాట్లాడుతూ పురాతన సనాతన సాంప్రదాయ పద్ధతులను నేటి సమాజానికి అందిస్తున్న ఆలయ సేవకులను జాజులు మాల్యాద్రి భక్త బృందంను అభినందించారు. కార్యక్రమంలో బద్దిక నరసింహారావు, రాము, వెంకటేశ్వర్లు, వెంకటరెడ్డి, ప్రభు, వరయ్య, మహిళా భక్త బృందం పాటిమీద బజారు, ఆగాబావి బజారు, శృంగార వనం, దక్షిణం బజారు, మహిళ భక్త బృందం పాల్గొన్నారు.

23వ వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-వినుకొండ : స్థానిక గీతాంజలి స్కూల్, రెసిడెన్షియల్ క్యాంపస్ మరియు నెక్స్ట్ జెన్ కిడ్స్ విద్యార్థులకు పాఠశాల 23వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఏర్పాటు చేసిన కల్చరల్ ఫెస్ట్ 2వ రోజు విశేషంగా అలరించినది. వినుకొండ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి దస్తగిరి షకీలా బేగం, పట్టణ సీఐఎస్ సాంబశివరావు ముఖ్య అతిధులుగా విచ్చేసి విద్యార్థులకు శుభా కాంక్షలు అందించారు. షకీలా బేగం మాట్లాడుతూ విద్యార్థులు మంచి విద్యతో రాణించి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకొని తల్లిదండ్రుల యొక్క కష్టానికి మంచి ప్రతిఫలం ఇవ్వాలని ఆకాంక్షించారు. చిన్నారులు పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీమతి తేళ్ళ క్రిష్ణవేణి, కారాస్పాండంట్ వై యల్ కిషోర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కళాశాల సందర్శించి నివేదిక అందజేత

విశాలాంధ్ర-వినుకొండ : స్థానిక శ్రీమతి గంగినేని కళ్యాణి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫిబ్రవరి 29 మరియు మార్చి ఒకటో తేదీలలో న్యాక్ బృందం సందర్శించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే శ్రీనివాసరావు తెలిపారు. ఈ బృందానికి చైర్పర్సన్‌గా డాక్టర్ అశోక్‌బోటే, మాజీ వైస్ ఛాన్సర్ శివాజీ, యూని వర్సిటీ కొల్హాపూర్ మెంబర్ కోఆర్డినేటర్‌గా డాక్టర్ నారాయణ, ఫారుక్ ప్రొఫెసర్ ఏపీఎస్ యూని వర్సిటీ మధ్యప్రదేశ్ మెంబర్‌గా డాక్టర్ బ్రాజేష్ కుమార్ త్రిపాటి, ప్రిన్సిపాల్ హిరాలాల్ రామ్ నివాస్ పీజీ కాలేజీ ఖలీలాబాద్ యూపీ వ్యవహరించారు. రెండు రోజులు కళాశాల వసతులను, అన్ని విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం పూర్వ విద్యార్థులను ప్రస్తుత విద్యార్థులలోనూ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది తోను విడివిడిగా సమావేశమై కళాశాల సమాచారాన్ని స్వీకరించారు. అనంతరం నివేదిక రూపొందించి కళాశాల ప్రిన్సిపాల్ అందజేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకం అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికలు రాష్ట్రానికి అత్యంత కీలకం

విశాలాంధ్ర-సత్తెనపల్లి రూరల్ : సత్తెనపల్లి రూరల్ మండలం గోగులపాడు గ్రామంలో మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు పంచి ఎన్నికల మేనిఫెస్టో గురించి తెలియజేసి తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటెయ్యాలని కన్నా అభ్యర్థించారు. కన్నా మాట్లాడుతూ మహాశక్తి పేరుతో తల్లికి వందనం పథకం ద్వారా రూ.15 వేలు బిడ్డలను చదివించేందుకు ఇస్తామన్నారు. ఆడపడుచులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించనున్నారు. సాగు భారమై రైతన్నలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, వారికి అండగా ఉండేందుకు సంవత్సరానికి రూ.20 వేలు ఆర్థిక సహాయం చేస్తామని వెల్లడించారు. రాబోయే ఎన్నికలు రాష్ట్రానికి అత్యంత కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు సూర్య రామకోటిరెడ్డి, మాజీ సర్పంచ్ వేదులపురపు పూర్ణచంద్రరావు, జమ్మలమూడి కిష్టయ్య, తన్నీరు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పాస్‌పోర్ట్ పోయినది

మోక్షగుండం నడిపి అంకయ్య, తండ్రి పెద్ద అంకయ్య అను నేను పల్నాడు జిల్లా మాచర్ల మండలం విజయపురి సౌత్ గ్రామ నివాసినై యున్నాను. అయితే నాకు సంబంధించిన NO: N 0642974గా గల పాస్‌పోర్ట్ గత నెల 20వ తేదీన విజయపురి సౌత్ నుండి మాచర్లకు ఆటోలో వెళుతుండగా కనిపించకుండా పోయినది. ఎంత వెతికిననూ కనబడటం లేదు. ఎవరికైనా దొరికిన యెడల సెల్ 9866954494 నెంబర్‌కు తెలియజేయగలరు.

ప్రత్తిపాటి గెలుపు ఖాయమనే శరత్ అక్రమ అరెస్ట్

విశాలాంధ్ర-చిలకలూరిపేట : చిలకలూరిపేట నియోజకవర్గంలో మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి గెలుపు ఖాయమైన నేపథ్యంలోనే జగన్ ప్రభుత్వం ఆయన కుమారుడిని అక్రమంగా అరెస్టు చేసి వేధింపులకు పాల్పడు తోందని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవి అన్నారు. చిలకలూరిపేట నివాసం లో మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావును కలిసిన ఆయన వారి కుటుంబానికి సంఘీ భావం ప్రకటించారు. ఆయనతో పాటు నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ నేత నల్లపాటిరాము, నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున ప్రత్తిపాటి నివాసానికి తరలి వచ్చారు. గొట్టిపాటి మాట్లాడుతూ చిలకలూరిపేటలో ప్రత్తిపాటి గెలుపు ఖాయమని సర్వేల్లో సుస్పష్టంగా తెలిసిందని ప్రజల్లో అత్యంత ఆదరణ కలిగిన నాయకుడిగా ప్రత్తిపాటి నిలిచారని అన్నారు. ఇది గమనించి రోజురోజుకీ పెరుగుతున్న ఆదరణను తట్టుకోలేక, జీర్ణించుకోలేక ప్రత్తిపాటిని ఏమీ చేయలేక కుటుంబసభ్యులను లక్ష్యంగా చేసుకున్నారని గొట్టిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ నీతిమాలిన రాజకీయాలకు ఇది పరాకాష్ట అని అభిప్రాయపడ్డారు. శరత్ ఎంతో భవిష్యత్తు ఉన్న యువకుడు ఉన్నత విద్యా వంతుడు, రాజకీయాలకు దూరంగా తన పని ఏదో తాను చేసుకుంటున్నాడని అని పేర్కొన్నారు. ఎక్కడా తెరపై కనిపించరు. అత్యంత సౌమ్యుడు. అలా అల్లారుముద్దుగా పెంచుకున్న కుమా రుడిపై అక్రమ కేసు పెట్టి జైలులో పెట్టారనే బాధ ఉందని అన్నారు.

ప్రతిపక్షాలను ఇబ్బందులకు గురిచేయడం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం



విశాలాంధ్ర-సత్తెనపల్లి : వ్యవస్థలను అడ్డంపెట్టుకొని ప్రతిపక్ష పార్టీలు, ప్రజలను ఇబ్బంది పెట్టటం జగన్ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ సత్తెనపల్లి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో మీడియాతో మాట్లా డుతూ ఎన్నికలు మరోయాభై రోజులలో వస్తుండగా వ్యవస్థలన్నీ బాధ్యతతో పనిచేస్తాయనుకున్నామని, కానీ ఇంకా కొందరిలో మార్పు రాలేదన్నారు. పోలీస్, సీఐడీ ఇంకా తాను కొత్తగా సృష్టించుకున్న సంస్థల ద్వారా ప్రజలను ఇతర పార్టీ కార్యకర్తలు, నాయకులను తప్పుడు కేసులలో ఇరికిస్తు న్నారన్నారు. తెలిసి తప్పుడు కేసులలో ఇరికిస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని కన్నా హెచ్చరించారు. ప్రత్తిపాటి పుల్లారావు కుమారుడు శరత్‌కి సంబంధంలేని సంస్థలో ఇరికించి తప్పుడు కేసు పెట్టి అరెస్ట్ చేయటం దుర్మార్గమన్నారు. శరత్‌కి ఏదైనా హాని జరిగితే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పూర్తి భాధ్యత వహించవలసి వస్తుందన్నారు. జగన్‌కి ఓడిపోతానని అర్థమైందని అందుకే ప్రతిపక్ష పార్టీలైన తెలుగుదేశం, జనసేన నాయకులు, కార్యకర్తలను తప్పుడు కేసులలో ఇరికించి భయభ్రాంతులకు గురిచేసే పక్రియ మానుకోవాలన్నారు. పుల్లారావు కుటుంబానికి తెలుగుదేశం పార్టీ పూర్తి అండగా ఉంటుందన్నారు. సమావే శంలో పార్టీ అధికార ప్రతినిధి నాగుల్ మీరా, చౌట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రా కదలి రా సభను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-పిడుగురాళ్ల: దాచేపల్లిలో శనివారం జరగనున్న రా కదలి రా సభను విజయవంతం చేయాలని పిడుగురాళ్ల మండల జనసేన అధ్యక్షులు కామిశెట్టి రమేష్ పిలుపు నిచ్చారు. మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆధ్వర్య ంలో పల్నాడు జిల్లా స్థాయి 'రా కదలి రా సభ' కు ముఖ్య అతిధిగా మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు పాల్గొనే బారీ బహిరంగ సభ కు, జనసేన పార్టీ నాయకులు, టీడీపీ నాయకులు అందరూ వేలాదిగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలన్నారు.

ఆధునిక, ప్రాచీన కవుల వేషధారణలో విద్యార్థులు

విశాలాంధ్ర-చిలకలూరిపేట : చిలకలూరిపేట పట్టణంలోని మర్రి చెన్నారెడ్డి మునిసిపల్ ప్రాథమిక పాఠశాలలో 4వ తరగతి తెలుగు పాఠ్య పుస్తకంలో వెయ్యేళ్ల కవినోయ్ ఈ మాసపు పాట. అడవి బాపిరాజు రచించిన ఈ పాటను అందరూ కవుల వేషధారణలో విద్యార్థులు అలరించారు. మహా కవి వాల్మీకి వ్యాసర్షి, మహాకవి కాళిదాసు, భవభూతి, నన్నయ, తిక్కన, యర్రన్న, సోమయాజి, యోగి వేమన వేషధారణలో పద్యాలు ఆలపించారు. ఫిబ్రవరి నెలలో ఈ మాసపు పాట వెయ్యేళ్ల కవినోయ్ కవుల గురించి వివరించడం జరిగింది. కవులు మంచి మంచి రచనలు చేసి సమాజాన్ని జాగృతం చేసిన మహానుభావులు అని, వారిని స్మరించుకోవడం మన భాధ్యత అని అన్నారు. విద్యార్థుల ఆ మహా కవుల జీవిత విశేషాలను అవగతం చేసుకోవాలని, తద్వారా మంచి సంస్కృతీ సంప్రదాయాలు అలవడతాయని ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు పోటు శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు టి.కుమారి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ జగన్ పాలనపై ప్రజలకు నమ్మకం ఉంది



విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనపై ప్రజ లకు నమ్మకం ఉందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. శుక్రవారం వైసీపీ గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు అంగడి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో స్థానిక ఏటి అగ్రహారం మెయిన్ రోడ్‌లో ఆయన నివాసమందు వైఎస్సార్‌సీపీ నాయకుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వచ్చిన నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులకు అల్పాహార విందు ఏర్పాటు చేశారు. మంత్రి మాట్లాడుతూ టీడీపీకి అడ్డాగా ఉన్న పశ్చిమ నియోజకవర్గాన్ని వైసీపీ అడ్డాగా కాబోతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ విప్ లేళ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ ఈసారి గుంటూరు పార్లమెంటుకు మంచి రోజులు రాబోతున్నట్లు వెల్లడించారు. ఎన్నికల సమయం దగ్గర పడుతున్నప్పటికీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గం అభ్యర్థిని నిలబెట్టుకోలేని పరిస్థితుల్లో టీడీపీ ఉందని ఎద్దేవా చేశారు. రానున్న ఎన్నికల్లో 175కి 175 స్థానాలు వస్తాయని అన్ని రకాల సర్వేలు చెబుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబం వైఎస్సార్‌సీపీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ద్వారా లబ్ది పొందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి డొక్కా మాణిక్యవర ప్రసాద్, ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, డిప్యూటీ మేయర్ డైమండ్ బాబు, వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్లు, అధ్యక్షులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి ఎంఎస్‌ఎంఈ పురస్కారం అందుకున్న 'సీజీజీబీ'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఎంఎస్‌ఎంఈ రంగాన్ని బలోపేతం చేయడానికి చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్(సీజీజీబీ)స్థిరమైన ప్రయత్నాలకు గుర్తింపుగా ఛాంబర్ ఆఫ్ ఇండియన్ మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్ ప్రైజెస్ సీజీజీబి కి ఉత్తమ ఆర్‌ఆర్‌బీ అవార్డును అందించింది. ఫిబ్రవరి 29న ఢిల్లీలో జరిగిన ప్రతిష్టాత్మక మైక్రో స్మాల్ అండ్ మీడిఎం ఎంటర్ ప్రైజెస్ (ఎంఎస్‌ఎంఈ) బ్యాకింగ్ అండ్ ఎంఎస్‌ఈఎఫ్‌సీ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2023 కార్యక్రమంలో ఈ అవార్డును సీజీజీబీ జనరల్ మేనేజర్ పి.మారుతీరామ్, సీనియర్ మేనేజర్ వీఎస్ పవన్ కుమార్ అందుకున్నారు. ఎంఎస్‌ఎంఈ మంత్రి నారాయణ్ టాటు రాణే, భారత సుప్రీంకోర్టు జస్టిస్(రిటైర్డ్) దీపక్ వర్మల సమక్షంలో ఈ అవార్డు ప్రదానం చేయబడింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఎంఎస్‌ఎంఈ క్రెడిట్ అవసరాలను తీర్చడానికి సీజీజీబీ రూ.288.86 కోట్ల రుణాలను ఇచ్చి తద్వారా రంగం పునరుద్ధరణకు గణనీయంగా తోడ్పడినట్లు ఆయన చెప్పారు.

ప్రముఖ వైద్యులతో భేటి అయిన మంత్రి అంబటి

విశాలాంధ్ర-సత్తెనపల్లి : సత్తెనపల్లి పట్టణంలో రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు విస్తృతంగా పర్యటించారు. ప్రముఖ వైద్యశాల వైద్యులతో ఆయన వ్యక్తిగతంగా భేటీ అయ్యారు. స్థానిక అంశాలపై చర్చించారు. గీతా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ మహేశ్వర్ రెడ్డి, పి.రాజమోహన్ రెడ్డి, గీతా హాసంతి, మేఘనా స్కాన్ సెంటర్ రేడియాలజిస్ట్ గీతా ప్రశాంతి, నేత్ర వైద్యశాల వైద్యులు గాలి వెంకట్రావు, ఆర్కే హాస్పిటల్ అధినేత డాక్టర్ రమేష్, సుధాకర్ చిన్న పిల్లల వైద్యశాల వైద్యులు డాక్టర్ సుధాకర్, జెట్టి శ్రీనివాసరావు, అపూర్వ హాస్పిటల్ అధినేత డాక్టర్ నవీన్ కుమార్, పూర్ణ హాస్పిటల్ అధినేత డాక్టర్ రాజేష్, స్కిన్ స్పెషలిస్ట్ డాక్టర్ శివన్నారాయణ, శ్రీవిద్య హాస్పిటల్ అధినేత డాక్టర్ చిరంజీవి తదితరులతో కలిసి చర్చించారు. నియోజకవర్గంలో ప్రశాంతమైన వాతావరణాన్ని అందించామన్నారు. మంత్రితోపాటు నియోజకవర్గ నాయకులు పక్కాల సూరిబాబు, స్థానిక ప్రజాప్రతినిధులు, వైసీపీ అనుబంధ సంఘాల బాధ్యులు తదితరులు ఉన్నారు.

శ్యామరాజుపురం గ్రామంలో గ్రామోదయం

విశాలాంధ్ర-దుర్గి : గ్రామాల్లో సమస్యల పరిష్కారం కోసమే గ్రామోదయం ముఖ్య ఉద్దేశమని జిల్లా నవోదయ నోడల్ ఆఫీసర్, మండల ప్రత్యేకాధికారి కె.సంజీవరావు అన్నారు. మండల పరిధిలోని శ్యామరాజుపురం గ్రామంలో శుక్రవారం గ్రామోదయం కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకాధికారి సంజీవరావు మండల అధికారుల బృందంతో కలిసి గ్రామంలో పర్యటించి సమస్యలు గుర్తించారు. గ్రామంలో పాడి పరిశ్రమ బాగా ఉందని ఆమూల్ మిల్క్ డైరీ, గ్రామంలో ఆరోగ్య శిబిరం, పాఠశాల ఏర్పాటు, వాటర్ ట్యాంక్, ఎస్సీ కాలనీలో సుమారుగా 40 గృహాలుండగా ఒక్క గృహానికి కూడా విద్యుత్ మీటర్లు లేకపోవడం గుర్తించారు. గ్రామంలో గుర్తించిన సమస్యలను వెంటనే ప్రత్యేకాధికారి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలపై స్పందించిన కలెక్టర్ శివశంకర్ వెంటనే సంబంధిత జిల్లా అధికారులను సమస్యలను పరిష్కరించే ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారని ప్రత్యేకాధికారి తెలిపారు. అంగన్‌వాడీ నిర్వహణ మంచిగా ఉందని కితాబిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ గురుమూర్తి, ఎంపీడీఓ గుప్తా, ఎంఈఓ బెంజిమెన్, పశువైద్యాధికారి దిలీప్ కుమార్, ఏపీఓ చినవెంకటేశ్వర్లు, హౌసింగ్ ఏఈ రాణి, వీఆర్వో కిరణ్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పద్మజా, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణాభివృద్ధిలో పాంచాయితీలదే కీలక పాత్ర

విశాలాంధ్ర-రెంటచింతల: సమగ్ర గ్రామీణాభివృద్ధిలో పంచాయతీలు కీలకపాత్ర పోషిస్తున్నాయని మాచర్ల నియోజకవర్గ ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు, మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి అన్నారు. శుక్రవారం జెట్టిపాలెంలో జరిగిన దావులూరి నాగమ్మ నూతన గ్రామ సర్పంచ్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నూతన సర్పంచ్ దావులూరి నాగమ్మకు ఆయన శుభాకాంక్షలు తెలిపి ప్రజలకు మెరుగైన సేవలందించే దిశగా పంచాయతీ సభ్యులు మరింతగా కృషి చేయాలన్నారు. ఎంపీపీ పాముల సంపూర్ణమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు గొట్టం బ్రహ్మారెడ్డి, పల్నాడు జిల్లా జేసీఎస్ కన్వీనర్ మోర్తల ఉమామహేశ్వర రెడ్డి, మేకపోతుల శివారెడ్డి, మేకపోతుల బూరెడ్డి, ఈశ్వర రెడ్డి, శీలం అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రత్తిపాటి శరత్ అక్రమ అరెస్టుకు ఖండన

విశాలాంధ్ర-పెదకూరపాడు : మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు కుమారుడుని దుర్మార్గపు సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అరెస్ట్ చేయించడం ఎంతవరకు సమంజసమని టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్ అన్నారు. టీడీపీలో మాజీ మంత్రి పుల్లారావుకు చిలకలూరిపేట టికెట్టు ప్రకటించిన వెంటనే పుల్లారావు కుమా రుడుని అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. ఎన్నికలకు కేవలం రెండు నెలల సమయం ఉందని, మీరు శాశ్వతంగా అండమాన్ దీవులకు పోయే రోజులు దగ్గరపడ్డాయని హెచ్చరించారు.

శ్రీచైతన్య పాఠశాల నందు ఘనంగా 'ఫ్యామిలీ ఫెస్ట్'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రతి నెల నిర్వహించే 'స్మార్ట్ లివింగ్' కార్యక్రమంలో భాగంగా స్థానిక బుర్రిపాలెం రోడ్డులో ఉన్న శ్రీచైతన్య పాఠశాల నందు ఉమ్మడి కుటుంబ ఆవశ్యకత...కుటుంబ విలువలు.. తల్లిదండ్రులు..గురువుల పట్ల విద్యార్థుల ప్రవర్తన తెలియజేసేందుకు 'ఫ్యామిలీ ఫెస్ట్' అనే కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ప్రిన్సిపల్ లక్ష్మీపతి పేర్కొన్నారు. శుక్రవారం కళాశాలలో నిర్వహించిన ఈ ఫ్యామిలీ ఫెస్ట్‌లో భాగంగా తల్లిదండ్రులు.. అమ్మమ్మ.. నాయనమ్మ.. తాతయ్య... కుటుంబ సభ్యులను దృశ్శాలువాలతో సత్కరించి..కాళ్లు కడిగి వారికి కానుకలను విద్యార్థులు బహూకరించారు. అనంతరం తల్లిదండ్రులు మాట్లాడుతూ అంతరించిపోతున్న ఉమ్మడి కుటుంబ వ్యవస్థ గురించి.. తల్లిదండ్రుల గురించి...కుటుంబ సభ్యులతో పిల్లలు మెలగవలసిన తీరు గురించి శ్రీచైతన్య పాఠశాల యాజమాన్యం చేపట్టిన కార్యక్రమం చాలా ఉపయోగకరంగా ఉందని కొని యాడారు. కార్యక్రమంలో శ్రీచైతన్య పాఠశాల ఏజీఎం డాక్టర్ నూతలపాటి అంజయ్య, ఆర్ఐ అప్పాజీ, విద్యార్థుల తల్లిదండ్రులను అభినందించారు. అకడమిక్ కో-ఆర్డినేటర్ గోపి, ప్రవీణ్, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటు రాష్ట్ర దశ దిశ మార్చేలా ఉండాలి

విశాలాంధ్ర-దుగ్గిరాల: 'యువత చేతిలో ఆయుధం ఓటు ఆ ఓటు వేయకుంటే ప్రజాస్వామ్యానికే చేటు' అని మొదటి ఓటు వేయబోయే యువతీ యువకుల ఓటు ఈ రాష్ట్ర దశ దిశ మార్చేలా ఉండేలా కానీ వృధా కారాదని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ, దుగ్గిరాల మండల టీడీపీ అధ్యక్షురాలు కేశమనేని శ్రీఅనిత, తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య, జంగాల వెంకటేష్, పడవల మహేష్‌లు కోరారు. తెలుగుదేశం పార్టీ ఎన్నికల శంఖారావంలో భాగంగా మొట్టమొదటి సారి ఓటు హక్కు వినియోగించుకోబోయే యువతీ యువకులకు "ఈ రాష్ట్రానికి నారా చంద్రబాబు నాయుడు వశ్యకతను వివరిస్తూ చేపట్టిన "మై ఫస్ట్ ఓట్ టు సీబీఎన్" పేరుతో చేపట్టిన కార్యక్రమంలో భాగంగా మొదటి సారి ఓటు హక్కు వినియోగించుకునే యువతతో మంగళగిరి నియోజకవర్గ తెలుగుయువత విద్యార్థి విభాగాల ఆధ్వర్యంలో రావిపాటి సాయి కృష్ణ నేతృత్వంలో దుగ్గిరాలలోని ప్రియదర్శిని విద్యాసంస్థలలో ఓటు యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ భారీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులతో ఇంటరాక్ట్ అయ్యారు. ఓటు ఎందుకు వెయ్యాలి, ఎవరికి వెయ్యాలి, ఎలా వెయ్యాలి అను అంశాల మీద ప్రసంగించారు. కార్యక్రమంలో మానం అశోక్, సిగిరి శెట్టి లీలా కృష్ణ, షేక్ ఖాసిం బాబు, బొర్రా సాయి అరవింద్, మాజీ ఎంపిపి ఉన్నం ఝాన్సీ, తోటా భూలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

మేడం వస్తారని... ఫించన్ ఆపారు

విశాలాంధ్ర-తుళ్లూరు : ప్రతి నెలా 1వ తేదిన తెల్లారకముందే వలంటీర్లు ఇంటి తలుపు తట్టి పెన్షన్ అందజేస్తున్నారని ప్రభుత్వం చెబుతుంది. అయితే అమరావతి సామాజిక ఫించన్ పంపిణీ విషయంలో మాత్రం అందుకు విరుద్ధంగా జరిగింది. రూ.2500 నుంచి రూ.5 వేలకు పెంచిన అమరావతి సామాజిక ఫించన్‌ను లబ్దిదారులకు అందటం ఆలస్యం అయింది. ఫించన్ ఎమ్మెల్యే మేకతోటి సుచరిత చేతుల మీదుగా పంపిణీ చేయడం జరుగుతుందని, అంతవరకు ఫించన్ పంపిణీ చేయ వద్దని ఆదేశాలు రావడంతో చేసేది లేక వలంటీర్లు మిన్నకుండిపోయారు. శుక్రవారం ఉదయం స్థానిక అయ్యప్ప స్వామి టెంపుల్ వద్ద జరిగిన సభలో ఎమ్మెల్యే సుచరిత కొంతమంది లబ్దిదారులకు ఫించన్ అందజేసి వెళ్ళిపోయారు. నాలుగున్నరేళ్ళు ఆగి ఎన్నికలప్పుడు హడావిడిగా అమరావతి ఫించన్ రూ.2,500లను రూ.5 వేలకు పెంచారని, మరి పేదలు, దళితులైన అసైన్డ్ రైతుల కౌలు మాటేమిటని దళిత జేఏసీ నాయకులు ప్రశ్నిస్తున్నారు. వైసీపీ గ్రామ అధ్యక్షులు ఆలోకం సురేష్ జన్మదిన వేడుకలలో సుచరిత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు 124 మంది విద్యార్థులు హాజరు

విశాలాంధ్ర-కారంపూడి: ప్రథమ సంవత్సర ఇంటర్మీడియెట్ పరీక్షలు తొలిరోజు 124 మంది విద్యార్థులు హాజరు అవ్వగా 8మంది విద్యార్థులు గైర్హజరు అయినట్లు ఎంఈవో రవికుమార్ తెలిపారు. శుక్రవారం మొదటిరోజు తెలుగు పరీక్షకు 132 మంది విద్యార్థులు హాజరవ్వవలసి ఉండగా 124 మంది హాజరయ్యారన్నారు. విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించామని తెలిపారు. నేడు ద్వితీయ సంవత్సర ఇంటర్మీడియెట్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

విశాలాంధ్ర-శావల్యాపురం : రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని మండలాధ్యక్షుడు గుంటూరు సాంబశివరావు అన్నారు. మండలంలోని చినకంర్లలో గురువారం రాత్రి మినీ మ్యానిఫెస్టోపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టీడీపీ 2024 ఎన్నికలలో అధికారంలోకి వస్తే పేద ప్రజలకు, మహిళలకు అందించే సంక్షేమ పథకాలను వివరిస్తూ టీడీపీ నాయకులు, కార్యకర్తలు కరపత్రాలను పంపిణీ చేశారు. రాబోవు ఎన్నికలలో టీడీపీకే ఓటు వేయాలని టీడీపీ నాయకులు ప్రజలను కోరారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు గోపు శ్రీనివాసరావు, యూనిట్ ఇంచార్జ్ పూరేటి వెంకట్రావు, నాయకులు వడ్లమూడి వెంకట కోటయ్య, చిన్న పేరయ్య, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

జూలకంటి బ్రహ్మారెడ్డిని గెలిపించండి

విశాలాంధ్ర-మాచర్ల : బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు ఆధ్వర్యంలో పట్టణంలోని 12, 22వ వార్డులలో శుక్రవారం పర్యటించారు. యాగంటి మల్లికార్జునరావు మాట్లాడుతూ నిజమైన అభి వృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని, రానున్న ఎన్నికల్లో టీడీపీ జనసేన కూటమిలో చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. ప్రజలంతా మార్పు కోరుకుంటున్నారని, వెనుకబడిన మాచర్ల ప్రాంత అభివృద్ధి కోసం జూలకంటి బ్రహ్మారెడ్డిని ప్రజలు ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు కొమెర దుర్గారావు, నియోజకవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షులు మూడవత్ వజ్రం నాయక్, మద్దిగపు చిన్న వెంకటరామిరెడ్డి, సంబోజు వేణు, కొమెరా శ్రీను, దేరంగుల పెద్ద దాసరయ్య, లక్ష్మీనారాయణ, దాసరయ్య, వేముల వెంకటలక్ష్మి, చిన్నబ్బాయి, వీరేశ్వరరావు, కృష్ణ, కొండలు, మాచర్ల వాసు పాల్గొన్నారు.

ట్రాక్టర ఢీకొని మహిళ మృతి

విశాలాంధ్ర-రెంటచింతల: ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఢీ కొట్టిన ఘటనలో సుగాలీ మహిళ మృతి చెందిన సంఘటన మండలంలోని మల్లవరం గ్రామంలో శుక్రవారం ఉదయం చోటు చేసుకుంది. ప్రమాద విషయమై పోలీసులు వెల్లడించిన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన బాణావత్ సామునిబాయ్(50) ఉదయం 8.30గం సమయంలో ఇంటి నుంచి బయటకు రాగా వీధి మలుపు వద్ద పొలాల నుంచి నీటి ట్యాంకుతో బయలుదేరిన ట్రాక్టర్‌ను గమనించకపోవడంతో ట్రాక్టర్ ఆమెను ఢీ కొట్టడంతో కాలు విరిగి తీవ్ర రక్తస్రావంతో మృతి చెందినట్లు తెలిపారు. ప్రమాద ఘటనా స్థలిలో ప్రత్యక్షసాక్షి మృతురాలి బంధువు బాణావత్ కృష్ణ నాయక్ వెల్లడించిన వివరాల మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై కేవీ నారాయణరెడ్డి తెలిపారు. ఘటనలో ఎటువంటి రాజకీయ కోణం లేదని ఈ సందర్భంగా పోలీసులు స్పష్టం చేశారు.

ప్రచారంలో జొన్నలగడ్డకు విశేష ఆదరణ

విశాలాంధ్ర-సత్తెనపల్లి రూరల్ : బాయ్... పిన్ని... ఎలా ఉన్నారు. పిల్లలు ఏం చేస్తున్నారు... మీ ఆరోగ్యం బాగుందా... తమ్ముడు ఎలా చదువు తున్నావ్... ఉన్నత శిఖరాలు అధిరోహించేలా ఇప్పటి నుంచే ప్రణాళిక బద్ధంగా చదువు... ఇప్పుడిప్పుడే ఎండలు పెరుగుతున్నాయ్ అవ్వతాతలు.. వేసవిలో మీ ఆరోగ్యం జాగ్రత్త... అంటూ ఆప్యాయంగా పలకరిస్తూ ఎన్నికల ప్రచారంలో న్యాయవాది, జైభీమ్ రావ్ భారత్ పార్టీ(జేబీపీ) సత్తెనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి, పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు జొన్నలగడ్డ విజయ్‌కుమార్. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపధ్యంలో ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థుల ప్రచారం జోరందుకు న్నాయి. జొన్నలగడ్డ విజయ్ కుమార్ సత్తెనపల్లి రూరల్ గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తున్నారు. స్థానికుడ్ని... యువకుడ్ని విద్యావంతుడ్ని నవశక నిర్మాణం కోసం ప్రజాసేవ చేయడానికి తొలి అడుగు వేస్తున్నాను నన్ను ఆశీర్వదించి ఒక్క అవకాశం ఇవ్వండి అంటూ ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేస్తూ ఓట్లను అభ్యర్థిస్తున్నాడు. మన ఓటుతో మనమే పాలన కొనసాగించుకుందా మని, నన్ను, పార్టీ అధినేత జడ శ్రావణ్ కుమార్‌ను ఆదరించాలని ప్రచారంలో కోరుతున్నారు.

ప్రజా సంక్షేమానికి సీఎం పెద్ద పీట

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నారని 32వ డివిజన్ కార్పొరేటర్ ఈచంపాటి వెంకట కృష్ణ పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రతి పేదవాడికీ సొంతంగా స్థలం ఉండాలి..అందులో ఇళ్ళుండాలి అనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ముందుకు సాగుతున్నట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో 31లక్షల మందికి నివేశన స్థలాలు మంజూరు చేయడమే కాక అందులో ఇళ్ళు కూడా నిర్మించి ఇచ్చే గొప్ప కార్యక్రమం చేపట్టినట్లు ఆయన వివరించారు. గుంటూరు నగరపాలక సంస్థ 32వ డివిజన్‌కు చెందిన 127, 128, 129, 130 సచివాల యాల పరిధిలోని 470 మంది లబ్ధిదారులకు శుక్రవారం స్థానిక బ్రాడీపేటలో ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్పొరేటర్ ఆచారి మాట్లాడుతూ ప్రజల జీవన ప్రమాణాల మెరుగుకు విప్లవాత్మ కమైన సంస్కరణలతో ఆయన ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. సహజంగానే ఇది గిట్టని విపక్షాలన్నీ ఏకమై ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చేస్తున్న ప్రతి మంచి పనికీ మూకుమ్మడిగా మోకాలడ్డుతున్నాయని ఆయన మండిపడ్డారు. పేదల బాగు కోసం..పేదరిక నిర్మూలన కోసం ప్రగతి కోసం..ప్రజా సంక్షేమం కోసం పాటు పడుతున్న సీఎం జగన్ మరో 30 సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని పాలించే విధంగా అందరూ తోడు నీడలా ఆయన వెన్నంటి నిలవాలని ఆచారి కోరారు. ఈ కార్యక్రమంలో గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బత్తుల దేవానంద్, గీతా మందిరం ఛైర్మన్ వెలుగూరి రత్నప్రసాద్, వలివేటి వెంకటరమణ, మాదాసు కిరణ్, భాగ్యారావు, సింగు నరసింహారావు, దేవిడ్, శ్యాం సుందర్, పండ్ల నారాయణ, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

పురపరిపాలన శాఖ

వినుకొండ పురపాలక సంఘం

'ఇ-ప్రొక్యూర్‌మెంట్' షార్టు టెండరు నోటీసు

నిట్ నెం : 1275/2015/ఇ1 తేది : 01-03-2024

(1) పనిపేరు : వినుకొండ పురపాలక సంఘంనకు సంబంధించి 21 నెం.ల పనులకు సంబంధించి ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్లు పిలువబడుచున్నవి. (2) 21 నెం.ల పనులకు సంబంధించి టెండర్లు స్వీకరణకు చివరి తేది/సమయం. 04-03-2024, సాయంత్రం 4.00 గం. వరకు. (3) సంబంధిత మునిసిపల్ కమిషనరు పేరు : శ్రీమతి టి.యల్.పి.యస్.యస్. కృష్ణవేణి, కమిషనరు, వినుకొండ పురపాలక సంఘము, ఫోన్ నెం. 08646-273656, మున్సిపల్ ఇంజనీరు, వారి సెల్ నెం. 9704222504 తదుపరి వివరములను http://tender.apeprocurment.gov.in వద్ద ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ నందు చూడవచ్చును.

కమిషనర్,
వినుకొండ పురపాలక సంఘం